

శ్రీ రామభక్త గెంటేల నారాయణరావుగారి
స్మారక పురస్కారాలు - 2019


శ్రీ రామభక్త గింటేల నారాయణరావుగారి
స్మారక పురస్కారాలు - 2019


శ్రీ రామభక్త గెంటేల నారాయణరావుగారి
స్మారక పురస్కారాలు - 2019

# రేపు 'కమ్యూనికేషన్ స్కిల్స్'పై వర్క్‌షాప్

ఖమ్మంసహకారనగర్: ఎస్ఆర్ అండ్ బీజీఎన్ఆర్ డిగ్రీ కళాశాల ఆంగ్ల విభాగం ఆధ్వర్యంలో ఈ నెల 4న భావ ప్రసార నైపుణ్యాల(కమ్యూనికేషన్ స్కిల్స్)పై ఒక రోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఎంవీ.రమణ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇంగ్లీష్ డిపార్ట్‌మెంట్ హెడ్ రత్నప్రసాద్ సమన్వయకర్తగా అధ్యాపకులకు, విద్యార్థులకు ఈ వర్క్‌షాపు ఉపయోగపడుతుందన్నారు. శిక్షణ శిబిరానికి ఉస్మానియా విశ్వ విద్యాలయం ఆంగ్ల విభాగం విశ్రాంత ఆచార్యులు వెంకటరాజయ్య ముఖ్య అతిథిగా హాజరవుతారని, కళాశాల విద్యా ప్రాంతీయ సంయుక్త సంచాలకులు దర్శన్ కూడా హాజరవుతారన్నారు. ఈ అవకాశాన్ని అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

ఖమ్మంసహకారనగర్: మహిళా సాధికారత విభాగం ఆధ్వర్యంలో టైలరింగ్ శిక్షణ పొందిన విద్యార్థినులకు బుధవారం సర్టిఫికెట్లు అందించారు. సమన్వయకర్త అనిత ఆధ్వర్యంలో నెల రోజులపాటు 25మందికి శిక్షణనిచ్చారు. విద్యార్థినులు చదువుతో పాటు టైలరింగ్ శిక్షణ పొందటం అభినందనీయమని ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎస్ఆర్ అండ్ బీజీఎన్ఆర్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎంవీ రమణ అన్నారు. మహిళా అధ్యాపకులు ఇందిర, వరలక్ష్మి, మేఘమాల, బిందు, రత్నప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థినులకు టైలరింగ్ సర్టిఫికెట్లు



# స్మారక పురస్కారాలు అందజేత

**నవతెలంగాణ-ఖానాపురంహవేలీ**

ఎస్ఆర్ అండ్ బీజీఎన్ఆర్ ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల స్థల దాత శ్రీరామభక్త గెంటాల నారాయణరావు పేరిట స్మారక పురస్కారా లను 2018-19 విద్యా సంవత్సరం నుంచి అధ్యాపకులకు, విద్యా ర్థులకు అందజేయనున్నట్టు ఆ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎంవీ. రమణ తెలిపారు. ఈ మేరకు గురువారం ఒక ప్రకటన విడుదల చేశా రు. జిల్లాలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకులకు, విద్యార్థులకు గుర్తింపునిచ్చే ప్రక్రియలో భాగంగా ఈ అవార్డులను అందజేయ నున్నట్టు పేర్కొన్నారు. జిల్లాలోని మధిర, నేలకొండపల్లి, సత్తుపల్లి, ఖమ్మంలోని ప్రభుత్వ మహిళా కళాశాలల నుంచి ఉత్తమ అధ్యాపక లను, విద్యార్థులను ఆ కళాశాల ప్రిన్సిపాల్ ఎంపిక చేయనున్నట్టు పే ర్కొన్నారు. ఈ అవార్డులను మే 4న జరగనున్న వార్షిక విద్యా సంవ త్సర ముగింపు కార్యాక్రమంలో అందజేయనున్నట్టు పేర్కొన్నారు.

నవతెలంగాణ
Fri, 03 May 2019
epaper.navatelangana.com


శ్రీ రామభక్త గెంటేల నారాయణరావుగారి
స్మారక పురస్కారాలు - 2019
ఎస్.ఆర్. & బి.జి.ఎన్.ఆర్. ప్రభుత్వ ఆర్ట్స్ & సైన్స్ కళాశాల
(స్వయం ప్రతిపత్తి), ఖమ్మం.




శ్రీ రామభక్త గెంటేల నారాయణరావుగారి
స్మారక పురస్కారాలు - 2019
ఎస్.ఆర్. & బి.జి.ఎన్.ఆర్. ప్రభుత్వ ఆర్ట్స్ & సైన్స్ కళాశాల


శ్రీ రామభక్త గెంటేల నారాయణరావుగారి
స్మారక పురస్కారాలు - 2019


2019


శ్రీ రామభక్త గెంటేల నారాయణరావుగారి
స్మారక పురస్కారాలు - 2019


శ్రీ రామభక్త గెంటేల నారాయణరావుగారి
స్మారక పురస్కారాలు - 2019

# భావాలను పంచుకునేది భాష

## 'గిడుగు' జయంతిలో విశ్రాంత ఆచార్యుడు డాక్టర్ సుబ్బారావు




మాట్లాడుతున్న డాక్టర్ సుబ్బారావు

ఖమ్మం ఎడ్యుకేషన్, ఆగస్టు 29: మానవ సమాజం తమ భావాలను పంచుకునేది భాష ద్వారానేనని విశ్రాంత ఆచార్యుడు డాక్టర్ పాత్తూరి సుబ్బారావు పేర్కొన్నారు. నగరంలోని ఎస్ ఆర్ అండ్ బీజీఎన్ ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల తెలుగు విభాగం ఆధ్వర్యంలో వ్యావహారిక భాషోద్యమ పితామహుడు గిడుగు రామ్మూర్తి పంతులు జయంతిని పురస్కరించుకొని గురువారం ఏర్పాటు చేసిన తెలుగు భాషా దినోత్సవ సమావేశంలో ఆయన ముఖ్య వక్తగా ప్రసంగించారు. ప్రపంచ వ్యాప్తంగా 70 మిలియన్ల మంది మాట్లాడుతున్న భాషగా తెలుగు విరాజిల్లుతోందని అన్నారు. గిడుగు, గురజాడలు భాషా సంస్కరణలను ప్రవేశ పెట్టారన్నారు. మాతృబాషను మరవకుండా టెక్నాలజీని అందిపుచ్చుకోవాలని సూచించారు. సమావేశానికి అధ్యక్షత వహించిన ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ జీవన్‌కుమార్ మాట్లాడుతూ మానవ మూలాల్లో కీలకమైనది భాష అని అభివర్ణించారు. ఒక వ్యక్తి జ్ఞానాన్ని ఇనుమడింపజేసేది భాషేనని పేర్కొన్నారు. చరిత్ర అధ్యాపకులు సీహెచ్ వెంకటేశ్వర్లు తమ సందేశాన్ని అందించారు. తెలుగు అధ్యాపకులు వెంకటేశ్వర్లు, మేఘమాల, లక్ష్మీకాంతం, చేకూరి రమేష్, ఎంవీ రమణ, విద్యార్థులు పాల్గొన్నారు.

**స్మార్ట్‌కిడ్జ్‌లో తెలుగుభాషా దినోత్సవం**

ప్రముఖ కవి గిడుగు రామ్మూర్తి జయంతి సందర్భంగా నగరంలోని స్మార్ట్‌కిడ్జ్ పాఠశాలలో తెలుగు భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. గిడుగు రామ్మూర్తి గొప్పతనాన్ని చిన్నారులకు వివరించారు. పాఠశాల అధినేత చింతనిప్పు కృష్ణ చైతన్య, డైరెక్టర్ చింతనిప్పు సుకన్య, టీచర్లు పాల్గొన్నారు.

# నవయుగ చక్రవర్తి జాషువా

ఖమ్మంసహకారనగర్: తెలుగు సాహిత్యంలో సామాజిక భావ విప్లవకారుడు, నవయుగ చక్రవర్తి గుర్రం జాషువా అని కవి, అధ్యాపకులు డాక్టర్ సీతారాం అన్నారు. నగరంలోని ఎస్ఆర్ అండ్ బీజీఎన్ఆర్ డిగ్రీ కళాశాలలో శనివారం నిర్వహించిన విస్తృతోపన్యాసంలో ప్రధాన వక్తగా పాల్గొని ప్రసంగించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వెంకటేశ్వరరెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ రత్నప్రసాద్, అధ్యాపకులు అంజని, విజయభాస్కర శర్మ, శివాజీ, జీవన్‌కుమార్, రమేష్, వెంకన్న, వెంకటేశ్వర్లు, సాంబశివరావు పాల్గొన్నారు.

సాక్షి
Sun, 22 September 2019
https://epaper.sakshi.com/c/43

# ఘనంగా కాళోజీ జయంతి

కళాశాలలు, పాఠశాలల్లో నివాళి



మాట్లాడుతున్న కేయూ తెలుగు అసోసియేట్ ప్రొఫెసర్ వెంకటేశ్వర్లు



కాళోజీ చిత్రపటానికి పూలమాల వేస్తున్న ఆర్‌జేసీ కృష్ణ

ఖమ్మంసహకారనగర్: నగరంలోని పలు ప్రభుత్వ, ప్రైవేటు డిగ్రీ కళాశాలల్లో, ఇంజనీరింగ్ కళాశాలల్లో కాళోజీ నారాయణరావు జయంతి సందర్భంగా తెలంగాణ తెలుగు భాషా దినోత్సవాన్ని నిర్వహించారు. జీవితమే కాళోజీ జీవితం అని కాకతీయ విశ్వవిద్యాలయం తెలుగు అసోసియేట్ ప్రొఫెసర్ పంతంగి వెంకటేశ్వర్లు అన్నారు. తెలంగాణ భాషా దినోత్సవం సందర్భంగా తెలుగు విభాగం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి ఉద్యమానికి, సంఘటనకు కవిత్వ రూపంలో తన నిబద్ధతను వ్యక్తం చేశారన్నారు. ప్రిన్సిపాల్ బి.వెంకటేశ్వర రెడ్డి, తెలుగు విభాగాధిపతి డాక్టర్ జర్పుల రమేష్, తెలుగు అధ్యాపకులు పగిడిపల్లి వెంకటేశ్వర్లు, చేకూరి రమేష్, రమణ తదితరులు పాల్గొన్నారు. ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో తెలుగు విభాగం ఆధ్వర్యంలో ప్రిన్సిపాల్ పద్మావతి కాళోజీ ప్రాధాన్యతను తెలియజేశారు. అనంతరం తెలుగు అధ్యాపకులను సన్మానించారు. అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

నగరంలోని ఎస్‌బీఐటీ కళాశాలలో చైర్మన్ జి.కృష్ణ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో ఉద్యమానికి ఊపిరిపోసిన మహోన్నత వ్యక్తి కాళోజీ అన్నారు. ప్రిన్సిపాల్ సాంబశివరావు, వైస్ ప్రిన్సిపాల్ గంధం శ్రీనివాసరావు, ఏఈఓ శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. త్రివేణి పాఠశాలలో ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్ కాళోజీప్రాధాన్యతనుతెలియచేశారు. ముస్తాఫా, శ్రీదేవి, చార్లెస్, సందీప్ పాల్గొన్నారు.

**విద్యాసంస్థల్లో కాళోజీ జయంతి**

ఖమ్మంసహకారనగర్: నగరంలోని పలు ప్రైవేటు విద్యాసంస్థల్లో ప్రముఖ కవి, రచయిత కాళోజీ నారాయణరావు జలయంతిని పురస్కరించుకొని తెలంగాణ తెలుగు భాషా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయా పాఠశాలల యాజమాన్యాలు కాళోజీ నారాయణరావు ప్రాధాన్యతను విద్యార్థులకు తెలియచేశారు. అనంతరం పలు విద్యాసంస్థలు తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా తెలుగు బోధించే ఉపాధ్యాయులను సన్మానించారు. రెజొనెన్స్ ఇన్ఫో పాఠశాల, శ్రీచైతన్య టెక్నో స్కూల్, శ్రీవిద్యానికేతన్, గీతాంజలి పాఠశాల, రెజొనెన్స్ ఎస్‌వీఎం, సర్వజ్ఞ పాఠశాల, సెయింట్ జోసెఫ్ పాఠశాలల్లో తెలుగు భాషా దినోత్సవం నిర్వహించారు.

ఖమ్మంస్పోర్ట్స్: సర్దార్ పటేల్ స్టేడియంలో డీవైఎస్ఓ ఎం.పరంధామరెడ్డి కాళోజీ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జిల్లా స్పోర్ట్స్ అథారిటీ శిక్షకులు ఎండీ.గౌస్, ఎం.డీ. గౌస్‌పాషా, ఎం.డీ.అక్బర్, క్రీడాకారులు పాల్గొన్నారు.

ఖమ్మంఅర్బన్: బల్లేపల్లిలోని బ్లూమింగ్‌మైండ్స్ పాఠశాలలో సోమవారం తెలుగు భాషా దినోత్సవ సంబరాలు ఘనంగా నిర్వహించారు. కరస్పాండెంట్ పి.అశోక్‌రెడ్డి కాళోజీ నారాయణరావు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. పాఠశాల చైర్మన్ సత్యనారాయణరెడ్డి, ప్రిన్సిపాల్ కిరణ్‌కుమార్, వైస్ ప్రిన్సిపాల్ ప్రసాద్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌లో..**

ఖమ్మంక్రైం: పోలీస్ హెడ్‌క్వార్టర్స్ కార్యాలయంలో కాళోజీ జయంతి నిర్వహించారు. ఏఆర్ అడిషనల్ డీసీపీ మాధవరావు మాట్లాడుతూ తెలంగాణ యాస, భాషా పరిరక్షణకు కృషి చేయడంతో పాటు తన కవితల ద్వారా ప్రజల్లో ఉద్యమ చైతన్యం నింపిన మహనీయుడు కాళోజీ నారాయణరావు అని కొనియాడారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు ఆర్పించారు. ఆర్ఐలు సింహాచలం శ్రీనివాస్, నాగేశ్వరరావు, రవి, సిబ్బంది పాల్గొన్నారు. ఖమ్మం మహిళా పోలీస్ స్టేషన్‌లో సీఐ అంజలి కాళోజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



త్రివేణి పాఠశాలలో..



రెజొనెన్స్ ఇన్ఫోలో తెలుగు భాషా దినోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం



ఖమ్మంస్పోర్ట్స్: కాళోజీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న దృశ్యం



నివాళులు అర్పిస్తున్న ఏఆర్ అడిషనల్ డీసీపీ మాధవరావు

# పుస్తక ప్రదర్శనలకు ఖమ్మం ప్రయోగశాల

**నవతెలంగాణ - ఖమ్మంటౌన్**

పుస్తక ప్రదర్శనలకు ఖమ్మం ప్రయో గశాలగా మారిందని తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్ సభ్యుడు జూలూరు గౌరీశంకర్ అభిప్రాయపడ్డారు. ఖమ్మం నగరంలోని శ్రీనివాస్ బుక్ ఎగ్జిబిషన్ స్టాల్‌ను బుధవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా జూలూరు మాట్లాడుతూ కలెక్టర్ కర్ణన్ ప్రోత్సాహంతో జిల్లాలో పుస్తక ప్రదర్శనలు విస్తృతంగా జరుగుతున్నాయన్నారు. ఈ ఏడాది జూన్ 22న తెలంగాణ అవతరణ దినోత్సవం సందర్భంగా మండే ఎండల్లో వారం రోజులు పుస్తక ప్రదర్శన విజయవంతంగా నిర్వహించారని గుర్తు చేశారు. ఆ ప్రోత్సాహంతో జిల్లాలో ఒకే రోజు 140 ప్రభుత్వ స్కూళ్లలో 140 పుస్తక ప్రదర్శనలు జరిగి రికార్డు సృష్టించినట్లు చెప్పారు. ఖమ్మంలో శ్రీనివాస బుక్ ఎగ్జిబిషన్ స్టాల్ ఏడాది పొడుగునా నిర్వహించే పని చేపట్టడం హర్షణీయమన్నారు. మమత హాస్పిటల్ రోడ్‌లో ఇటీవల 3 వేల పుస్తకాలతో స్వచ్ఛందంగా లైబ్రరీని నిర్వహించడం అభినందనీయమన్నారు. కలెక్టర్ ప్రోత్సాహంతో త్వరలో జిల్లాలోని డిగ్రీ, జూనియర్ కళాశాలల్లో ఒకే రోజు మరో 100 పుస్తక ప్రదర్శనలు ఏర్పాటు చేయబోతున్నట్టు ఆయన ప్రకటించారు. జిల్లావ్యాప్తంగా పుస్తక పఠనంపై ఆసక్తిని పెంచేందుకు ఈ పుస్తక ప్రదర్శనలు దోహదపడతాయన్నారు. స్కూళ్లలో పుస్తక ప్రదర్శనల వల్ల పిల్లల్లో చదవడం, రాయడంపై ఆసక్తి పెరుగుతుందన్నారు. జ్ఞాన తెలంగాణకు పుస్తక ప్రదర్శనలు దోహదం చేస్తాయని పేర్కొన్నారు. ప్రజా ప్రతినిధులకు సన్మాన సభల్లో అభినందన సభల్లో పూలదండలకు బదులు పుస్తకాలను బహుమానంగా ఇవ్వాల ని సూచించారు. పుస్తకపఠనం మంచి పౌర సమాజానికి దారులు వేస్తుందని చెప్పారు. పుస్తక ప్రదర్శన ప్రారంభ సమావేశంలో విద్యావేత్త ఐవీ.రమ ణారావు, శ్రీనివాస బుక్ ఎగ్జిబిషన్ నిర్వాహకులు రాజేశ్వరరావు, ప్రముఖ కవులు ప్రసేన్, సీతారాం, న్యాయవాది తిరుమలరావు, ఠాకూర్ రవి పాల్గొన్నారు.

నవతెలంగాణ
Thu, 19 September 2019
epaper.navatelangana.com/c/43748308



# గణతంత్ర దినోత్సవ పేరెడ్‌కు డిగ్రీ కళాశాల విద్యార్థి గోవర్ధనాచారి ఎంపిక



విద్యార్థిని అభినందిస్తున్న దృశ్యం..

**ఖమ్మం కల్చరల్ ,ప్రభాతవార్త :**

ఎస్.ఆర్.అండ్.బి.జి.యన్.ఆర్ డిగ్రీ కళాశాలలో డిప ద్వితీయ సంవత్సర విద్యార్థి బి.గోవర్ధనాచారి ఢిల్లీ గణతంత్ర దినోత్సవ పెరేడ్‌కి ముందస్తుగా నవంబర్ మాసంలో గుజరాత్ లో జరుగ నున్న సన్నాహక పెరేడ్ కార్యక్రమానికి ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి.వెంకటేశ్వరరెడ్డి శుక్రవారం ఇక ప్రకటనలో తెలిపారు.కాకతీయ యూనివర్సిటీ పరిధి కళశాలల నుంచి ఎంపికైన ముగ్గురిలో తమ కళాశాల విద్యార్థి ఉండటం అభినందనీయమని తెలిపారు. కళాశాల ఎన్‌యస్‌యస్ ప్రోగ్రాం ఆఫీసర్ జిల్లా ప్రోగ్రాం అధికారి జీవన్‌కుమార్ అధ్వర్యంలో ఎంపికైనందుకు ఇరువురికి ప్రిన్సిపాల్,అధ్యాప బృందం శుభాకాంక్షలు తెలిపారు.

# నేడు కవి అఫ్సర్ విస్తృతోపన్యాసం

**నవతెలంగాణ-ఖానాపురంహవేలీ**

ఖమ్మంకు చెందిన ప్రముఖ కవి, విమర్శకులు, అమెరికాలోని యూనివర్సిటీ ఆఫ్ పెన్సిల్వేనియాలో ప్రొఫెసర్‌గా పని చేస్తున్న డాక్టర్ అఫ్సర్ ఖమ్మంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించనున్న సదస్సుకు హాజరుకానున్నట్టు ప్రిన్సిపల్ డాక్టర్ బి.వెంకటేశ్వరరెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సామాజిక శాస్త్రాలను ఎందుకు చదవాలి, ప్రపంచ, స్థానిక సందర్భంలో మానవీయ శాస్త్రాల భవిష్యత్తు అనే అంశంపై కీలకోపన్యాసం చేస్తారని తెలిపారు. తెలుగు-ఇంగ్లీష్-హిందీ విభాగాల ఆధ్వర్యంలో జరిగే ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు నగరంలోని ప్రముఖ కవులు, విమరకులు పాల్గొంటారని పేర్కొన్నారు.

# 'జానపదమంటే జీవన విధానం, సంస్కృతి'



పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న అధ్యాపకులు

ఖమ్మం ఎడ్యుకేషన్, సెప్టెంబర్ 25 జానపదమంటే జీవన విధానం, ఒక జీవన సంస్కృతి అని తెలంగాణ ప్రజావాగ్గేయకారుడు యోచన పేర్కొన్నారు. ఖమ్మంలోని ఎస్ఆర్ అండ్ బీజీఎన్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తెలుగు విభాగం ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన 'జనపదం – జ్ఞానపదం'అనే అంశంపై నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. రాగ యుక్తంగా పాడి విద్యార్థులను అలరించారు. బతుకమ్మ, చెరువు, వానమ్మ, ననుగన్న నాపల్లె, కాకి, అమ్మనుకానా కొడుకా, కాన్వెంట్ చదువులు మొదలైన అంశాల మీద గేయరూప కవిత్వం వినిపించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ బీ.వెంకటేశ్వరరెడ్డి, తెలుగు శాఖాధిపతి డాక్టర్ జర్పుల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ శాంతి కోసమే ఐరాస



మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ వెంకటేశ్వరరెడ్డి

**ఖమ్మంసహకారనగర్:** ప్రపంచ దేశాల మధ్య శాంతియుత వాతావరణాన్ని నెలకొల్పడమే ఐక్యరాజ్య సమితి ఆవిర్భావ లక్ష్యమని ఎస్ఆర్అండ్‌బీజీఎన్ఆర్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బీ వెంకటేశ్వర రెడ్డి అన్నారు. ఐక్యరాజ్య సమితి స్థాపించి 75 ఏళ్లు పూర్తి అయిన సందర్భంగా కళాశాలలో ఐరాస ఆవిర్భావ దినోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో అధ్యాపక, ఇతర సిబ్బంది సుకుమార్, సీహెచ్ వెంకటేశ్వర్లు, వై రవివర్ధన్, వెంకన్న, నర్సింహారావు, ఎంవీ రమణ పాల్గొన్నారు.

సాక్షి ఖమ్మం
Fri, 25 October 2019
https://epaper.sakshi.com/c/

# కేయూ పాలక మండలి సభ్యుడిగా డాక్టర్ సీతారాం



ఖమ్మంసహకారనగర్: ప్రముఖ కవి, విమర్శకులు, సామాజిక కార్యకర్త, ఎస్ఆర్ అండ్ బీజీఎన్ఆర్ డిగ్రీ కళాశాల తెలుగు అధ్యాపకులు, కాళోజీ అవార్డు గ్రహీత డాక్టర్ ఆర్.సీతారాంను కాకతీయ యూనివర్సిటీ (కేయూ) నూతన పాలకమండలి సభ్యుడిగా రాష్ట్ర ప్రభుత్వం నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. పాలకమండలిలో 9 మంది సభ్యుల్లో సీతారాం ఒకరు. సీతారాం సభ్యుడిగా నియామకం కావటం పట్ల కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి.వెంకటేశ్వరరెడ్డి, అధ్యాపకులు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

సాక్షి
Wed, 16 October 2019
https://epaper.sakshi.com/c/4470825

# కాకతీయ యూనివర్సిటీ పాలక మండలి సభ్యుడిగా సీతారాం



**ఖమ్మం అర్బన్, అక్టోబరు15:** కాకతీయ విశ్వ విద్యాలయం పాలక మండలి సభ్యుడిగా ప్రముఖ కవి, విమర్శకుడు డాక్టర్ సీతారాం ఎంపికయ్యారు. పాలక మండలికి కొత్తగా తొమ్మిది మంది సభ్యులను ఎంపిక చేయగా.. వారిలో సీతారాంకు స్థానం లభించింది. సీతారాం ఖమ్మంలోని ఎస్ఆర్అండ్ టీజీఎన్ఆర్ డిగ్రీ కళాశాలలో తెలుగు అధ్యాపకుడిగా విధులు నిర్వహిస్తున్నారు. ఈయనను కాకతీయ విశ్వ విద్యాలయం పాలక మండలికి డిగ్రీ కళాశాల అధ్యాపక కోటా నుంచి ఎంపిక చేశారు. సీతారాంకు పాలక మండలిలో చోటు దక్కటం పట్ల ప్రిన్సిపల్, అధ్యాపకులు, కవులు,సాహితీవేత్తలు అభినందనలు తెలిపారు.

ఆంధ్రజ్యోతి Wed, 16 October 2019
https://epaper.andhrajyothy.com/c/44708590

# కేయూ పాలకమండలి సభ్యునిగా డాక్టర్ సీతారాం




**నవతెలంగాణ-ఖానాపురంహవేలీ**

కాకతీయ విశ్వవిద్యాలయం నూతన పాలక మండలి సభ్యునిగా కాళోజీ అవార్డు గ్రహీత స్థానిక ఎస్ఆర్‌బీజీఎన్ఆర్ డిగ్రీ కళాశాల తెలుగు అధ్యాపకుడు డాక్టర్ ఆర్.సీతారాంను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ డీ.వెంకటేశ్వరరెడ్డి, అధ్యాపకులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. రానున్న వార్షిక విద్యా విషయాల్లో కాకతీయ విశ్వ విద్యాలయం పరిధి ఉన్నత విద్యలో తనదైన పాత్ర పోషించే అవకాశం తమ కళాశాలకు దక్కడం ఎంతో గర్వకారణమని హర్షం వ్యక్తం చేశారు.

# ‘చరిత్రను వెలికితీయాల్సిన అవసరం ఉంది’

- తెలంగాణ పోరాట ఘట్టాలను భావితరాలకు అందించాలి
- ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు బి. వినోద్ కుమార్



సాక్షి, హైదరాబాద్: స్వాతంత్ర్య పోరాటాల కంటే ముందే తెలంగాణ నేలపై దేశ ఆత్మగౌరవ పోరాటాన్ని ఎత్తిపట్టారని, విదేశీ శక్తులను పొలిమేర దాకా తరిమిన నాగులంచ వంటి గ్రామాల చరిత్రను వెలికితీయాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బి.వినోద్‌కుమార్ అన్నారు. బీసీ కమిషన్ సభ్యులు జూలూరు గౌరీశంకర్ సంపాదకత్వంలో వెలువరించిన, కట్టా శ్రీనివాస్ రచించిన ‘చరిత్రకెక్కని సమరం (తలవంచని నాగులంచ)’ పుస్తకాన్ని బీసీ కమిషన్ సభ్యుడు ఆంజనేయగౌడ్, రామానందతీర్థ సంస్థల డైరెక్టర్ నారా కిశోర్‌రెడ్డిలతో కలసి వినోద్‌కుమార్ శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వినోద్‌కుమార్ మాట్లాడుతూ స్వరాష్ట్రంలో మరుగున పడిన సమర యోధుల చరిత్రను, తెలంగాణ పోరాట ఘట్టాలను నమోదు చేయాలని, వాటిని పుస్తకాల రూపంలో భవిష్యత్ తరాలకు అందించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అభిప్రాయపడ్డారు. తొలి స్వాతంత్ర్య పోరు ఘట్టాల్లో సగర్వంగా లిఖించదగ్గ మహోజ్జ్వల పోరు ఘట్టం నాగులంచ గ్రామమని కొనియాడారు.

# బెంగ

నిజమైన ఆనందం అంటే భవిష్యత్తు గురించి బెంగటిల్లకుండా వర్తమానంలో హాయిగా ఉండడం అంటాడు ప్రముఖ తత్వవేత్త సెనెకా. కానీ మనుషులు అలా ఉండలేకపోవడమే వర్తమాన విషాదం. ఎందుకంటే అనిశ్చితితో కూడిన కాలమిది. ఒకటో శతాబ్దానికి చెందిన తత్వవేత్త సెనెకా రోమన్ సమాజంలో ముందు ఏం జరగబోతుందోనని చింతిల్లే జనావళిని చూసి ఆ మాట చెప్పాడు. శతాబ్దాలు గడిచినా మనుషుల నైజం మారలేదు. ఇవాళ ఇరవయ్యొకటో శతాబ్దంలో బతుకు మరింత సంక్లిష్టమైంది. ఏ పూటకు ఆ పూట వెదుక్కోవాల్సిన వారే కాదు, అన్నీ సమకూరిన వారు కూడా భవిష్యత్తు గురించి యోచిస్తూ వర్తమానాన్ని నిర్లక్ష్యం చేస్తున్నారు.

ప్రజలే కాదు పాలకులు కూడా భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని కుటిల నిర్ణయాలు, కుట్రపూరిత వ్యవహారాలతో గడపడం తెలిసిందే. ఎన్నికలయి గెలిచి అధికారం చేపట్టినవారు తాము చేయాలనుకున్న పనులు చేయాలి. అందుకు భిన్నంగా మరో అయిదేళ్ళ తర్వాత కూడా అధికారంలోకి రావడమెలా అనే ఆలోచనలు చేసే కృతకమైన రాజకీయ వ్యవస్థ మనది. పదవుల్లోకి వచ్చి ఆ పదవులు నిలుపుకోడం, ఆ తర్వాత పదవుల్లో ఉండటం కోసం సంపాయించుకోడమే పనిగా బతికేవారు ప్రజలకు ఏం చేస్తారు.

ఈ నేపథ్యంలోనే ప్రజలు, పాలకులు నిరంతర అభద్రతలో సతమతమవుతుంటారు. కనుకనే ఇక్కడ బాల్యం, కౌమారం, యవ్వనం సైతం సంక్షుభితమైంది. చదువుల్లో పాసుకాకపోతే, అనుకున్న కోర్సులో సీటు రాకపోతే బతకడం వృథా అనుకునే రీతిన పిల్లల్ని పెంచుతున్నారు. ఫలితంగా ఒత్తిడికి లోనయ్యే పిల్లలు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. ఇరవయ్యేళ్ళకే భవిష్యత్తు మీద భయంతో చచ్చిపోతే బాగుండని తలపోస్తున్నారు. ఈ దురవస్థ గురించే సెనెకా చెప్పాడు. ఎపుడయితే రానున్న రోజులు ఎలా ఉంటాయోనని భీతిల్లుతారో అపుడు వర్తమానంలో హాయిగా ఉండలేరు. హాయిగా ఉండటం తెలియకోతే ఆనందంగా జీవించడమూ తెలియదు.

మన చుట్టూరా సమస్యలు, సవాళ్ళు, సంక్లిష్టతలు ఎన్నో. అయినప్పటికీ హాయిగా ఉండడం ఎలానో తెలుసుకోవాలి. చిన్న చిన్న విషయాలు గొప్ప ఆనందాన్ని ఇస్తాయి. వాటిని అనుభవంలోకి తీసుకునే హృదయం ఉండాలి. సూర్యోదయం, సూర్యాస్తమయం, వెన్నెల రాత్రుల సోయగం పరవశానికి లోను చేస్తాయి. స్థిమితంగా ఉండే మనుషులు మాత్రమే వెన్నెలలోని చల్లదనాన్ని అనుభూతించగలరు.

మార్కెట్ మనుషుల్ని మాయ చేస్తుంటుంది. మార్కెట్ కోసం మనం బతకడం లేదు. మనకు ఏం కావాలో మనం నిర్ణయించుకోవాలి. మార్కెట్ ప్రలోభాలకు లోను కాకపోతే మనుషులు హాయిగా ఉండే వీలుంది. ఏది ఎంతవరకు అవసరమో యోచించాలి. అవసరాలు, సౌకర్యాలు, విలాసాలకు నడుమ అంతరాన్ని గ్రహించాలి. ఐదు నక్షత్రాల హెటల్‌లో ప్లేట్ భోజనం వెయ్యి రూపాయలపైనే. మన వీధి పక్కన మెస్‌లో ఎనభై రూపాయలు. ఎక్కడయినా తాము తినగలిగిన మేరకే తింటారు. తేడా మన ఆలోచనల్లోనే ఉంటుంది. దీన్ని గ్రహించగలిగిన వివేచన ఉంటే ఫైవ్‌స్టార్ హెటల్‌లో తినలేకపోయామే అనే చింత ఉండదు. అక్కడ తినేంత స్థాయికి ఎదగాలనే రంది లేకపోతే మన ఇంట్లో మనం చేసే భోజనమే మనకు ఆరోగ్యాన్నీ ఆనందాన్నీ ఇస్తుంది. అందుకని మితంగా, నిరాడంబరంగా బతకడంలోని సహజత్వాన్ని గ్రహించాలి. ఇదే మనిషి ఆనందానికి మూలం.

# సాయుధ పోరాటం మహత్తరమైంది

ఖమ్మంసహకారనగర్: ప్రపంచ చరిత్రలో జరిగిన చారిత్రక ఐదు విప్లవ పోరాటాల్లో తెలంగాణ సాయుధ పోరాటం మహత్తరమైందని విశ్రాంత రాజనీతిశాస్త్ర ఆచార్యులు డాక్టర్ బిలాల్ అహ్మద్ అన్నారు. సెప్టెంబర్ 17న తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా నగరంలోని ఎస్ఆర్ అండ్ బీజీఎన్ఆర్ డిగ్రీ కళాశాలలో చరిత్ర శాఖ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బిలాల్ అహ్మద్ మాట్లాడుతూ తెలంగాణలో జరిగిన పోరాటం భిన్నమైందన్నారు. భూస్వాములకు,



మాట్లాడుతున్న విశ్రాంత రాజనీతిశాస్త్ర ఆచార్యులు డాక్టర్ బిలాల్ అహ్మద్

అణగారిన వర్గాల ప్రజలకు మధ్య జరిగిన అస్తిత్వ పోరాటంగా అర్థం చేసుకోవాలన్నారు. ఖమ్మం జిల్లా కూడా ఈ ఉద్యమంలో కీలకపాత్ర పోషించిందన్నారు. జిల్లాలోని తొండల గోపవరం, మీనవోలు, బోనకల్, గార్ల, పాల్వంచ తదితర ప్రాంతాల్లో జరిగిన నిజాం వ్యతిరేక పోరాటంలో 900మంది ప్రాణత్యాగం చేశారన్నారు. అనంతరం బిలాల్ అహ్మద్‌ను ఘనంగా సన్మానించారు. చరిత్ర శాఖాధిపతి సీహెచ్.వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ సీతారాం, డాక్టర్ మురళీధర్, ఎస్.వెంకన్న, రవీందర్‌రెడ్డి, రవివర్ధన్, వైస్ ప్రిన్సిపాల్ రత్నప్రసాద్ పాల్గొన్నారు.

సాక్షి
Wed, 18 September 2019
https://epaper.sakshi.com/c/43709127

# భావి సాహిత్యానికి పునాది

**» వేదికలుగా నిలుస్తున్న కళాశాలలు » సాహితీవేత్తల అవతారం ఎత్తుతున్న విద్యార్థులు**

**» అధ్యయనంలో భాగంగా సాహిత్య కార్యక్రమాలు.. పుస్తక పరిచయ సభలు**



పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న విద్యార్థులు

**ఖమ్మం అర్బన్, సెప్టెంబరు 20:** చూసేందుకు అది గొప్ప సాహితీవేత్తలు హాజరయ్యే కార్యక్రమంలా కనిపిస్తుంది... గొప్ప వాగ్ధాటి గల కవి రచయితలు పాల్గొనే వేదికలా ఉంటుంది.. కానీ డిగ్రీ విద్యార్థులే ఆ స్థాయిలో సాహిత్య కార్యక్రమాలను నిర్వహిస్తూ ఔరా అని పించుకుంటున్నారు.. కళాశాలలోనే విధులు నిర్వహిస్తున్న ప్రముఖ కవి విమర్శకుడు, కాళోజీ అవార్డు గ్రహీత డాక్టర్ సీతారాం చొరవతో ఈ తరహా విద్యా సంబంధిత సాహిత్య కార్యక్రమానికి ఖమ్మంలోని ఎస్ ఆర్ అండ్ బీజీఎన్ఆర్ డిగ్రీ కళాశాల భావి సాహిత్యానికి పునాది వేస్తోంది... డిగ్రీ తరగతుల అధ్యయనంలో భాగంగా తెలుగు విద్యార్థులు సాహిత్య కార్యక్రమాలు రూపొందిస్తున్నారు.. కొత్తగా విడుదలైన కవితా, కథా సంకలనాల ఆవిష్కరణ కార్యక్రమాలు పుస్తక పరిచయ సభలను స్వతహాగా ఆయా కవి రచయితలు లేదా సాహిత్య సంస్థలు నిర్వహించటం సర్వసాధారణమే.. ఇలాంటి సభలకు పేరొందిన కవి రచయితలు, సాహితీవేత్తలను ఆహ్వానించడం రివాజే. కానీ ఈ కళాశాలలో నిర్వహించే సాహిత్య కార్యక్రమాలకు విద్యార్థులే అన్ని పాత్రలు పోషిస్తూ వర్ధమాన సాహిత్య బాటలు వేసుకుంటుండటం విశేషం.. కళాశాలల్లో ఆయా సిలబస్‌లకు సంబంధించిన పాఠాలు బోధించటం వరకే పరిమితం అవుతుండగా ఈ కళాశాల విద్యార్థులకు సాహిత్య సాంస్కృతిక కార్యక్రమాల రూపకల్పన నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తోంది. పరిశీలన, పరిశోధన, విశ్లేషణ, ప్రసంగ కళల్లో తర్ఫీదునిస్తోంది. ఏదైనా పుస్తకాన్ని ఎంచుకొని దానిని తమ కళాశాలలో ప్రత్యేక ఆవిష్కరణ , విశ్లేషణ కార్యక్రమం ఏర్పాటు చేస్తారు. పుస్తకాన్ని ఎంచుకునేందుకు, ఆవిష్కరణకు తమలోనే ఒకరిని ముఖ్యఅతిథిగా ఎంచుకోవటం, ఆ పుస్తకాన్ని సమీక్షించేందుకు మరొక వక్తను తమ నుండే ఎనుకుంటారు. పుస్తకం, వక్తలు, అతిథుల ఎంపిక అనంతరం ఇతర కార్యక్రమాల మాదిరిగానే ఆహ్వాన పత్రికలు ముద్రించి తోటి విద్యార్థులకు అధ్యాపకులకు పంచుతారు. నిర్దీత కార్యక్రమం రోజున కళాశాల ప్రిన్సిపల్ అతిథిగా తెలుగు విభాగం, తదితర అధ్యాపకుల సమక్షంలో కార్యక్రమం కొనసాగిస్తారు. కోర్సులో భాగంగా సాహిత్య కార్యక్రమాలు చేపడుతున్న విద్యార్థులను సాహితీ ప్రముఖులు అభినందిస్తున్నారు.



కార్యక్రమానికి హాజరైన సాహితీవేత్తలు, విద్యార్థులు

ఆంధ్రజ్యోతి Sat, 21 September 2019
https://epaper.andhrajyothy.com/c/43827774

# పుస్తకం జీవితాన్ని మార్చే మార్గదర్శి

## ప్రిన్సిపల్ డాక్టర్ బి వెంకటేశ్వరరెడ్డి



పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న అధ్యాపకులు

ఖమ్మం ఎడ్యుకేషన్, సెప్టెంబర్ 20 : పుస్తకం జీవితాన్ని మార్చే మార్గదర్శిగా ఉంటుందని మానవ జీవితాన్ని, ఆలోచనను మార్చేది పుస్తకమని ఎస్ఆర్అండ్‌బీ జీఎన్ఆర్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి వెంకటేశ్వరరెడ్డి అన్నారు. శుక్రవారం కళాశాల తెలుగు విభాగం ఇటీవల కాలంలో నిర్వహిస్తున్న వినూత్న కార్యక్రమమైన ఆవిష్కరణ-విద్యార్థి కేంద్రక కార్యక్రమంలో ఆయన గౌరవ అతిథిగా పాల్గొని విద్యార్థులకు సందేశాన్నిచ్చారు. విద్యార్థులే ముఖ్యఅతిథిగా ఆవిష్కర్తగా, విశ్లేషకులు పాల్గొనే విభిన్నమైన కార్యక్రమం ఆవిష్కరణలో నాలుగవ భాగంగా బీఏ ఫైనల్ విద్యార్థి పేర్ల రాము విశ్లేషకుడిగా, యువ కవి తండ హరీష్‌గౌడ్ రాసిన నీటి దీసం కవితా సంపుటిని ఎంచుకుని మాట్లాడారు. ముఖ్యఅతిథిగా బీఎస్సీ తృతీయ సంవత్సరం విద్యార్థిని నక్కా రమ్యకృష్ణ పాల్గొని పుస్తకాన్ని ఆవిష్కరించడం ప్రత్యేకత. ఈ సందర్భంగా కవితా సంపుటిలోని పలు కవితలను విద్యార్థి వక్త విపులంగా విశ్లేషిస్తూ సమాజంలో జరుగుతున్న హింసాత్మక సంఘటనలను ఖండిస్తూ కవితలు ఆలోచనాత్మకంగా ఉన్నాయన్నారు. రైతు జీవనం, రొట్టెలమ్మ, సైనికుల మీద రాసిన కవితలను ఉదహరించారు. కార్యక్రమంలో కవి శ్రీనివాస్, తెలుగు అధ్యాపకులు సీతారాం, జె రమేష్, పగిడిపల్లి వెంకటేశ్వర్లు, ఎంపీ రమణ పాల్గొన్నారు.

# నేడు 'కాళోజీ సాహిత్యం'పై ప్రత్యేక ప్రసంగం

ఖమ్మంనాయుడుపేట, సెప్టెంబరు 8: ఖమ్మంనగరంలోని ఎస్ఆర్అండ్ బీజీఎన్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల తెలుగువిభాగం ఆధ్వర్యంలో ప్రజాకవి కాళోజీ నారాయణరావు 105వ జయంతిని సోమవారం నిర్వహించనున్నారు. తెలంగాణ భాషాదినోత్సవం సందర్భంగా కాకతీయ విశ్వవిద్యాలయం తెలుగువిభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ పంతంగి వెంకటేశ్వర్లు ముఖ్యవక్తగా పాల్గొని.. 'కాళోజీ జీవితం-సాహిత్యం' అనే అంశంపై కీలకోపన్యాసం చేయనున్నారని తెలుగు విభాగాధిపతి డాక్టర్ జె.రమేష్ తెలిపారు. గౌరవ అతిథిగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి.వెంకటేశ్వరరెడ్డి పాల్గొంటారని తెలిపారు. కాళోజీ జయంతి సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం కాళోజీ పేరిట అందించే పురస్కారాన్ని సోమవారం హైదరాబాద్‌లో స్వీకరిస్తున్న వెంకటేశ్వరరెడ్డికి పలువురు అభినందనలు తెలిపారు.

ఆంధ్రజ్యోతి Mon, 09 September 2019
https://epaper.andhrajyothy.com/c/43377353

# పుస్తకం జీవితాన్ని మార్చే మార్గదర్శి

**ఖమ్మం కల్చరల్ సెప్టెంబర్ 20 ప్రభాతవార్త :**

పుస్తకం జీవితాన్ని మార్చే మార్గదర్శిగా ఉంటుందని ,మానవ జీవితాన్ని,ఆలోచనను మార్చేది పుస్తకమేనని యస్ఆర్అండ్బిజియస్ఆర్ ప్రిన్సిపాల్ డాక్టర్ బి.వెంకటేశ్వరరెడ్డి అన్నారు. శుక్రవారం కళాశాల తెలుగు విభాగం ఇటీవల కాలంలో నిర్వహిస్తున్న వినూత్న కార్యక్రమమైన ఆవిష్కరణ-విద్యార్థి కేంద్రక కార్యక్రమానికి ఆయన గౌరవ అతిథిగా పాల్గొని ప్రసంగించారు. విద్యార్థులే ముఖ్యఅతిథిగా ఆవిష్కర్తగా ,విశ్లేషకులుగా పాల్గొనే విభిన్నమైన కార్యక్రమం 'ఆవిష్కరణ లో నాలుగవ భాగంగా బి.ఏ ఫైనల్ విద్యార్థి పేర్ల రాము విశ్లేషకుడిగా ,యువకవి తండ హరీష్గౌడ్ రాసిన 'నీటిదీపం' కవితా సంపుటిని ఎంచుకొని మాట్లాడారు. ముఖ్యఅతిథి గా బిఎస్సీ తృతీయ సంవత్సరం విద్యార్థిని ఎన్.రమ్యకృష్ణ పాల్గొని పుస్తకాన్ని ఆవిష్కరించడం ప్రత్యేకత .విద్యార్థుల్లో పఠనాభిలాషను ,విశ్లేషణా సామర్థ్యాలను పెంపొందించేందుకు ఆవిష్కరణ ను రూపొందించారు.ఈ సందర్భంగా కవితా సంపుటిలోని పలు కవితలను విద్యార్థి వక్త విపులంగా విశ్లేషిస్తూ కవితలు ఆలోచనాత్మకంగా ఉన్నాయన్నారు. రైతు జీవనం', 'రొట్టెలమ్మ' సైనికుల మీద రాసిన కవితలను ఉదహరించారు.ఈ కార్యక్రమంలో కవి శ్రీనివాస్ సూఫీ,తెలుగు అధ్యాపకులు సీతారాం, జె.రమేష్, పగిడిపల్లి వెంకటేశ్వర్లు ,ఎం.వి.రమణ,చరిత్ర అధ్యాపకులు, నాగూర్, నర్సింహారావు, వెంకన్న పాల్గొన్నారు.

వార్త
Sat, 21 September 2019
https://epaper.vaartha.com/c/43828398

# భావాలను వ్యక్తపరిచేది భాష

## రిటైర్డ్ అధ్యాపకులు డాక్టర్ పొత్తూరి సుబ్బారావు

**ఖమ్మంసహకారనగర్:** మానవ సమాజం తమ భావాలను పంచుకునేది భాష ద్వారానే అని విశ్రాంత అధ్యాపకులు డాక్టర్ పొత్తూరి సుబ్బారావు అన్నారు. గురువారం నగరంలోని ఎస్ఆర్అండ్ బీజీఎన్ఆర్ డిగ్రీ కళాశాల తెలుగు విభాగం ఆధ్వర్యంలో వ్యవహారిక భాషోద్యమ పితామహులు గిడుగు రామ్మూర్తి జయంతిని పురస్కరించు కొని తెలుగు భాషా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు భాషను ప్రపంచ వ్యాప్తంగా 70 మిలియన్ల మంది మాట్లాడు తున్నారన్నారు. మాతృభాషను మరువ కుండా టెక్నాలజీని అందిపుచ్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జ్ ప్రిన్సిపాల్ జీవన్కుమార్, తెలుగు అధ్యాప కులు మేఘమాల, లక్ష్మీకాంతం, చేకూరి రమేష్, ఎంవీ రమణ పాల్గొన్నారు.

సాక్షి Fri, 30 August 2019
https://epaper.sakshi.com/c/

# నేడు కాళోజీ సాహిత్యంపై ప్రత్యేక ప్రసంగం

నవతెలంగాణ-ఖానాపురంహవేలీ

తెలంగాణ భాషా దినోత్సవం సందర్భంగా స్థానిక ఎస్ఆర్‌బీజీఎ న్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల తెలుగు విభాగం ఆధ్వర్యంలో నేడు ప్రజాకవి పద్మభూషణ్ కాళోజీ నారాయణరావు 105వ జయంతిని పురస్కరించుకొని కాకతీయ విశ్వ విద్యాలయం తెలుగు విభాగం అసోసియేషన్ ప్రొఫెసర్ డాక్టర్ పంతంగి వెంకటేశ్వర్లు ముఖ్య వక్తగా పాల్గొని కాళోజీ జీవితం-సాహిత్యం అనే అంశంపై కీలకోపన్యాసం చేయనున్నారని తెలుగు విభాగాధిపతి డాక్టర్ జె.రమేష్ ఒక ప్రకటనలో తెలిపారు.

నవతెలంగాణ
Mon, 09 September 2019
epaper.navatelangana.com/c/43377027


ఆవిష్కరణ
విద్యార్థి కేంద్రక కార్యక్రమం
11-11-2019

ప్రాధాన్యమిస్తోందని రాష్ట్ర కార్మికశాఖ మంత్రి మల్లారెడ్డి అన్నారు. మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా దుండిగల్ ఉన్నత పాఠశాలలో గురువారం 'అల్పా హారం' కార్యక్రమం ప్రారంభోత్సవంలో ఆయన పాల్గొన్నారు. గండిమైసమ్మ-దుండిగల్ మండలం లోని ప్రభుత్వ పాఠశాలల్లో సుమారు 7 వేల మంది విద్యార్థులకు మూడేళ్లపాటు అక్షయపాత్ర

ఎమ్మెల్యే వివేకానంద, ... ఎండీ, సీఈవో శ్రీనివాస్‌సాధు, సీఎఫ్‌వో రవి మిత్ర, కంపెనీ సెక్రటరీ సంపత్‌కుమార్, హరేకృష్ణ మూవ్‌మెంట్, అక్షయపాత్ర ఫౌండేషన్ ప్రాంతీయ అధ్యక్షులు శ్రీమాన్ సత్యగౌరచంద్రదాస ప్రభుజీ, జిల్లా విద్యాశాఖ అధికారి విజయకుమారి తదిత రులు పాల్గొన్నారు.

# ఇంటర్ ఓఎంఆర్ పత్రంలో మార్పులు

(మొదటి పేజీ తరువాయి)

పునరావృతం కాకూడదని ఆయన భావిస్తున్నారు. దీనిపై జేఎన్‌టీయూహెచ్ పరీక్షల విభాగం నిపు ణులతోపాటు మరికొన్ని సాంకేతిక సంస్థలతో ఆయన చర్చిస్తున్నారు.

## ఇప్పటి వరకు ఓఎంఆర్ పత్రం ఇలా...

విద్యార్థికి పరీక్ష రోజు ఇచ్చే ఓఎంఆర్ పత్రంలో మూడు భాగాలుంటాయి. పార్ట్-1లో విద్యార్థి వివ రాలు రాయాలి. ఎగ్జామినర్, విద్యార్థి సంతకం కూడా చేయాల్సి ఉంటుంది. పార్ట్-2లో ప్రశ్న సంఖ్య...దానికి వచ్చిన మార్కులతో కూడిన గడులు ఉంటాయి. ఉదాహరణకు తెలుగులో 40 ప్రశ్నలు ఉంటే ప్రశ్న సంఖ్య...దానికి పక్కన వచ్చిన మార్కులు...ఇలా 40 గడులు ఉంటాయి. మొత్తం వచ్చిన మార్కులను అంకెల్లో, అక్షరాల్లో వేస్తారు. ఇక పార్ట్-3లో కేవలం మొత్తం మార్కులు అంకెలు, అక్షరాలతో ఉంటుంది. ఈ చివర భాగంలోనే ఎగ్జామినర్ మొత్తం మార్కులను బబ్లింగ్(గడులు నింపడం) చేస్తారు. ఇక్కడ 0-9 అంకెలతో నిలువుగా రెండు వరుసలు ఉంటాయి. ఉదాహరణకు ఒక విద్యార్థికి 68 మార్కులు వస్తే మొదటి వరుసలో 6, రెండో వరుసలో 8 గడిని దిద్దుతారు. మూల్యాంకన కేంద్రాల నుంచి ఈ మూడో భాగాన్ని మాత్రమే ఇంటర్‌బోర్డుకు పంపిస్తారు. దాన్ని స్కానింగ్ చేస్తారు.

## ఇదీ మార్పు...

పార్ట్-3లో మొత్తం మార్కులు మాత్రమే ఉండ కుండా...ప్రశ్నపత్రంలో ఏ సెక్షన్‌లో ఎన్ని మార్కులు వచ్చాయో కూడా రాస్తారు. పక్కనే మొత్తం మార్కులు ఎంతో ఉంటుంది కాబట్టి స్కానింగ్ చేసే సమయంలో సాఫ్ట్‌వేర్ ద్వారా తప్పును గుర్తించవచ్చు. లేకుంటే ఫలితం వెల్ల డైన తర్వాత మాత్రమే తప్పు తెలుస్తుంది. దీని తోపాటు ఇంకా అవసరమైన చర్యలు తీసుకునే దిశగా జలీల్ చర్చిస్తున్నారు.

# పుస్తక పఠనమే వ్యక్తిత్వ వికాసానికి పునాది

- వినూత్నంగా 100మంది విద్యార్థులతో కాలేజీ బుక్ రీడర్స్ క్లబ్
- ప్రారంభించిన మంత్రి అజయ్, ఎంపీ నామా, కలెక్టర్ కర్ణన్

ఖమ్మం ఎడ్యుకేషన్: పుస్తక పఠనమే వ్యక్తిత్వ వికాసానికి పునాదిగా నిలుస్తుందని తాను చదువుకున్న చారిత్రాత్మకమైన ఎస్ఆర్ అండ్ బీజీఎన్ఆర్ కళాశాల ప్రస్తుతం చదువుతున్న విద్యార్థుల కోసం వినూత్నంగా కళాశాల బుక్ రీడర్స్ క్లబ్ ప్రారంభించడం ప్రశంసనీయమని రాష్ట్ర రవాణా శాఖామాత్యులు పువ్వాడ అజయ్‌కుమార్ అన్నారు. గురువారం నగరంలోని గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభమవుతున్న సందర్భంగా కళాశాల తెలుగు విభాగం వినూత్నంగా విద్యార్థుల్లో పఠనాభిలాషను పెంపొందించేందుకు రూపొందించిన రీడ్ టూ లీడ్...లీడ్ టూ రీడ్ అనే నినాదంతో 100 మంది విద్యార్థులు సభ్యులుగా ఉండే కాలేజ్ బుక్ రీడర్స్ క్లబ్ ప్రారంభ కార్యక్రమంలో మంత్రి పువ్వాడ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. తన బాల్యమిత్రుడు డిగ్రీలో అప్పటి ఇదే కళాశాలలో సహవిద్యార్థియైన కళాశాల తెలుగు అధ్యాపకులు కవి విమర్శకులు సీతారాం ఎక్కడ పనిచేసినా విద్యార్థి కేంద్రక విజ్ఞాన కార్యక్రమాలను రూపొందించి ప్రభుత్వ కళాశాలలను పటిష్టం చేస్తూ, పేద విద్యార్థుల్ని బాధ్యతాయుత పౌరులుగా తీర్చిదిద్దడం ఆనందాన్ని కలిగిస్తుందన్నారు. కళాశాల అభ్యున్నతికి ఖమ్మంకు స్తంభాద్రి విశ్వవిద్యాలయాన్ని ప్రారంభించేందుకు మంత్రిగా తనవంతు కృషి చేస్తానని హామీనిచ్చారు. విశిష్ట అతిథి ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామా నాగేశ్వరరావు మాట్లాడుతూ... విద్యార్థులు చరిత్రను తెలుసుకోవడానికి సామాజిక అవగాహనను పెంచుకోవడానికి పుస్తకాలు విస్తృతంగా చదువాలన్నారు. పార్లమెంట్ గ్రంథాలయంలో పదిహేడులక్షల పుస్తకాలున్నాయని ఎవరైనా ఆసక్తి, జిజ్ఞాస కలిగిన విద్యార్థులను ఢిల్లీ తీసుకెళతానని తెలిపారు. ఆత్మీయ అతిథి కలెక్టర్ ఆర్‌వీ కర్ణన్ మాట్లాడుతూ... విద్యార్థులు ప్రతిరోజూ పడుకునే ముందు ఇన్‌స్టాగ్రామ్ వాట్సాప్‌ల్లో కాలక్షేపం చేయకుండా మంచి పుస్తకాన్ని చదువడం ద్వారా మన జ్ఞానంతో పాటు మంచి నిద్ర పడుతుందన్నారు. ప్రపంచ మేధావుల పోస్టర్ విడుదల చేసి క్లబ్‌ను పంచభూతాలకు ప్రతీకగా ఐదుమంది విద్యార్థులను డ్రా ద్వారా ఎంపిక చేసి సభ్యత్వాన్నిచ్చారు. ఈ కార్యక్రమంలో మేయర్ పాపాలాల్, ఆర్‌జేసీ కృష్ణ, కమర్తపు మురళీ, వైస్ ప్రిన్సిపాల్ రత్నప్రసాద్, అధ్యాపకులు సీతారాం, జే.రమేశ్, స్టాఫ్ క్లబ్ సెక్రటరీ డాక్టర్ సుబ్రహ్మణ్యం, నాగూర్, సాంబ శివరావు, లక్ష్మీకాంతం, రమేష్ తదితరులు పాల్గొన్నారు.




మాట్లాడుతున్న మంత్రి పువ్వాడ అజయ్



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న మంత్రి అజయ్, ఎంపీ నామా, కలెక్టర్ కర్ణన్

Fri, 15 November 2019
https://epaper.ntnews.com/c/45738813

ఖమ్మం-భద్రాద్రి కొత్తగూడెం
వార్త
శుక్రవారం 15, నవంబర్ 2019 16 పేజీలు



# గ్రంధాలయాలు.. ఆధునిక దేవాలయాలు..

- పుస్తక పఠనం ద్వారానే జ్ఞానం వస్తుంది : మంత్రి అజయ్
- నగరంలో ప్రారంభోత్సవాలు, అభివృద్ధిపనుల పరిశీలన
- మంత్రి జోలికి రాని ఆర్టీసీ నిరసన కారులు
- క్షణం తీరిక లేకుండా గడిపిన మంత్రి అజయ్, ఎంపీ నామ

వివరాలు 2 లో..

ఖమ్మం,ప్రభాతవార్త ప్రతినిధి: గ్రంధాలయ వారోత్సవాల సందర్భంగా సర్దార్ పటేల్ స్టేడియంలో ఏర్పాటు చేసిన బుక్ రీడర్స్ క్లబ్‌ను ప్రారంభించి మంత్రి ప్రసంగించారు. గ్రంధాలయాలు, ఆధునిక దేవాలయాలు అని చాలా నెహ్రూ పేర్కొన్న అంశాన్ని మంత్రి ఈ సందర్భంగా గుర్తు చేశారు. గ్రంధ పఠనం ద్వారానే జ్ఞానం వస్తుందని ఆయన అన్నారు. సర్దార్ పటేల్ స్టేడియంలో ప్రత్యేకంగా బుక్ రీడర్స్ క్లబ్‌ను ఏర్పాటు చేయడం పట్ల జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్‌ను సిబ్బందిని అభినందించారు. రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్, ఎంపీ నామ నాగేశ్వరరావు, నగరంలో క్షణం తీరక లేకుండా గడిపారు... సుడిగాలి పర్యటన మాదిరిగా పలు అభివృద్ధి పనుల పరిశీలనలు, ప్రారంభోత్సవాల్లో పాల్గొన్నారు... ఆర్టీసీ సమ్మె ప్రారంభమైన తర్వాత మంత్రి ఇలా ప్రశాంతంగా అభివృద్ధిపనుల్లో బిజీగా గడపడం బహుశ ఇదేనేమో...? బుధవారం భద్రాచలంలో మంత్రి సత్యవతిరాథోడ్‌ను ఆర్టీసీ కార్మికులు ఘెరావ్ చేశారు... కాని ఖమ్మంలో రవాణాశాఖ మంత్రి పర్యటనల సందర్భంగా నిరసన కారులు ఎక్కడా కూడా ఆయన జోలికి వెళ్లలేదు... బుధవారం జరిగిన కార్పోరేషన్ సర్వసభ్య సమావేశంలోనూ స్వపక్ష,విపక్ష కార్పోరేటర్లంతా యువమంత్రిని ఘనంగా సన్మానించి పొగడ్తలతో ముంచెత్తారు....





# పుస్తక పఠనమే వ్యక్తిత్వ వికాసానికి పునాది

- రాష్ట్ర రవాణా శాఖామాత్యులు పువ్వాడ అజయ్‌కుమార్
- వినూత్నంగా 100 మంది విద్యార్థులతో కాలేజి బుక్ రీడర్స్ క్లబ్
- లాంఛనంగా ప్రారంభమైనట్లు ప్రకటించిన ఎం.పి.నామా
- పుస్తకం చదవడం వలన మంచి నిద్ర పడుతుంది : కలెక్టర్

ఖమ్మం కల్చరల్ ప్రభాతవార్త: పుస్తక పఠనమే వ్యక్తిత్వవికాసానికి పునాదిగా నిలుస్తుందని, తాను చదువుకున్న చారిత్రాత్మకమైన ఎస్ఆర్అండ్‌బిజి ఎన్ఆర్ కళాశాలలో ప్రస్తుతం చదువుతున్న విద్యార్థుల కోసం విభిన్నంగా 'కళాశాల బుక్ రీడర్స్ క్లబ్'ను ప్రారంభించడం ప్రశంసనీయమని రాష్ట్ర రవాణా శాఖామాత్యులు పువ్వాడ అజయ్‌కుమార్ అన్నారు. గురువారం నాడు గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభమౌతున్న సందర్భంగా కళాశాల తెలుగు విభాగం విభిన్నంగా విద్యార్థుల్లో పఠనాభిలాషను పెంపొందించేందుకు రూపొందించిన 'రీడ్ టూ లీడ్ ..లీడ్ టూ రీడ్' అనే నినాదంతో 100 మంది విద్యార్థులు సభ్యులుగా ఉండే కాలేజీ బుక్ రీడర్స్ క్లబ్ ప్రారంభ కార్యక్రమానికి మంత్రి ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు.

2లో..






CBC
కళాశాల బుక్ రీడర్స్ క్లబ్ ప్రారంభోత్సవం
శ్రీ పువ్వాడ అజయ్ కుమార్
SR & BGNR GOVT. ARTS & SCIENCE COLLEGE (A),


CBC
కళాశాల బుక్ రీడర్స్ క్లబ్ ప్రారంభోత్సవం
SR & BGNR GOVT.
KHAMMAM


కళాశాల బుక్ రీడర్స్ క్లబ్ ప్రారంభోత్సవం


BC
కళాశాల బుక్ రీడర్స్ క్లబ్ ప్రారంభోత్సవం
కుమార్




బుక్ రీడర్స్ క్లబ్ ప్రారంభోత్సవం
14 నవంబర్ 2019
ముఖ్య అతిథి & ప్రారంభకులు
అజయ్ కుమార్ గారు
తెలంగాణ రాష్ట్ర రవాణాశాఖా మాత్యులు
తెలుగు విభాగం
ARTS & SCIENCE COLLEGE (A), KHAMMAM

# పుస్తక పఠనమే వ్యక్తిత్వ వికాసానికి పునాది





మొదటి పేజీ తరువాయి

విశిష్ట అతిథిగా ఎం.పి నామా నాగేశ్వర్‌రావు, ఆత్మీయ అతిథిగా జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్, గౌరవ అతిథులుగా మేయర్ డాక్టర్.జి.పాపాలాల్ లు కలసి లాంఛనంగా ప్రపంచ మేధావుల పోస్టర్ విడుదల చేసి క్లబ్‌ను పంచభూతాలకు ప్రతీగా ఐదు మంది విద్యార్థులను డ్రా ద్వారా ఎంపిక చేసి సభ్యత్వానిచ్చారు. అనంతరం మంత్రి అజయ్‌కుమార్ ఆత్మీయ సందేశాన్నిస్తూ తన బాల్యా మిత్రుడు డిగ్రీలో అప్పటి ఇదే కళాశాలలో సహ విద్యార్థియైన కళాశాల తెలుగు అధ్యాపకులు ప్రముఖ కవి .విమర్శకులు కాళోజీ అవార్డు గ్రహీత సీతారాం ఎక్కడ పనిచేసిన విద్యార్థి కేంద్రక విజ్ఞాన కార్యక్రమాలను చేపడుతూ ప్రభుత్వ కళాశాలలను పటిష్టం చేస్తూ .పేద విద్యార్థుల్ని బాధ్యాయుత పౌరులుగా తీర్చిదిద్దటం తన కెంతో ఆనందాన్ని కలిగిస్తుందన్నారు. కళాశాల అభ్యున్నతికి ఖమ్మంకు స్తంభాద్రి విశ్వవిద్యాలయాన్ని ప్రారంభించేందుకు మంత్రిగా తన వంతు కృషి చేస్తానని హామినిచ్చారు.ఎం.పి. నామా నాగేశ్వర్‌రావు మాట్లాడుతూ విద్యార్థులు చరిత్ర ను తెలుసుకోవడానికి సామాజిక అవగాహనను పెంచుకోవడానికి పుస్తకాలు విస్తృతంగా చదవాలన్నారు. పార్లమెంట్ గ్రంథాలయంలో పదిహేడు లక్షల పుస్తకాలున్నాయని .ఎవరైనా ఆసక్తి .జిజ్ఞాస కలిగిన విద్యార్థులను ఢిల్లీ తీసుకెళతానని తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్ మాట్లాడుతూ విద్యార్థులు ప్రతి రోజు పడుకునే ముందు ఇన్స్టాగ్రామ్,వాట్సాప్ ల్లో కాలక్షేపం చేయకుండా మంచి పుస్తకాన్ని చదవటం మన జ్ఞానంతో పాటు మంచి నిద్ర పడుతుందన్నారు. ఈ కార్యక్రమానికి ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ జీవన్‌కుమార్ అధ్యక్షత వహించగా ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ .బొమ్మెర రాంమూర్తి, ఆర్‌జెసి. కృష్ణ .కార్పొరేటర్ కమర్తపు మురళి .వైస్ ప్రిన్సిపాల్ కె.ఎస్.ఎస్. రత్నప్రసాద్, తెలుగు అధ్యాపకులు డాక్టర్. సీతారాం, జె.రమేష్, స్టాఫ్ సెక్రటరీ డాక్టర్. సుబ్రహ్మణ్యం, నాగూర్, సాంబశివరావు,లక్ష్మీకాంతం సిఎం. రమేష తదితరులు పాల్గొన్నారు.


విద్యార్థులు పుస్తకాలు చదివే సంస్కృతిని అలవర్చుకునేలా తీర్చిదిద్దే సంకల్పంతో
జాతీయ పుస్తక వారోత్సవాల (నవంబర్ 14-20) సందర్భంగా ప్రారంభిస్తున్నాం
చేరండి ! చదవండి !! నేర్చుకోండి !!!
Read to lead... Lead to read
CBC
COLLEGE BOOK READERS CLUB
విద్యార్థి సభ్యుల సంఖ్య
100 మాత్రమే... త్వరపడండి
నవంబర్ 15 న
ప్రారంభం
సంప్రదించండి :
తెలుగు విభాగం
SR & BGNR GOVT. ARTS & SCIENCE COLLEGE (A), KHAMMAM
(Re-acredited with 'B++' Grade by NAAC)

# పుస్తక పఠనమే వ్యక్తిత్వ వికాసానికి పునాది

**కాలేజ్ బుక్ రీడర్స్ క్లబ్ ప్రారంభ కార్యక్రమంలో మంత్రి పువ్వాడ**

**ఖమ్మంసహకారనగర్:** పుస్తక పఠనమే వ్యక్తిత్వ వికాసానికి పునాదిగా నిలుస్తుందని, తాను చదువుకున్న చారిత్రాత్మక ఎస్ఆర్అండ్‌బీజీఎన్ఆర్ కళాశాలలో ప్రస్తుతం చదువుతున్న విద్యార్థుల కోసం విభిన్నంగా కళాశాల బుక్ రీడర్స్ క్లబ్‌ను ప్రారంభించడం ప్రశంసనీయమని రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ అన్నారు. గురువారం గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభమవుతున్న సందర్భంగా కళాశాల తెలుగు విభాగం విభిన్నంగా విద్యార్థుల్లో పఠనాభిలాష పెంపొందించేందుకు రూపొందించిన 'రీడ్ టూ లీడ్.. లీడ్ టూ రీడ్' అనే నినాదంతో 100 మంది విద్యార్థులు సభ్యులుగా ఉండే కాలేజ్ బుక్ రీడర్స్ క్లబ్ ప్రారంభ కార్యక్రమం కళాశాల ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ జీవన్ కుమార్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మంత్రి పువ్వాడ, విశిష్ట అతిథిగా ఎంపీ నామా నాగేశ్వరరావు, ఆత్మీయ అతిథులుగా జిల్లా కలెక్టర్ ఆర్‌వీ కర్ణన్, గౌరవ అతిథులుగా మేయర్ పాపాలాల్, ఆర్‌జేసీ కృష్ణ, కమర్తపు మురళి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రపంచ మేధావుల పోస్టర్‌ను విడుదల చేసి, క్లబ్‌ను పంచభూతాలకు ప్రతీకగా ఐదుగురు విద్యార్థులను డ్రా ద్వారా ఎంపిక చేసి సభ్యత్వాలను ఇచ్చారు. అనంతరం మంత్రి పువ్వాడ మాట్లాడుతూ.. కళాశాల అభివృద్ధికి, ఖమ్మంలో స్తంభాద్రి విశ్వవిద్యాలయాన్ని ప్రారంభించేందుకు మంత్రిగా తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఎంపీ నామా మాట్లాడుతూ..



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం



మాట్లాడుతున్న మంత్రి అజయ్‌కుమార్

విద్యార్థులు చరిత్రను తెలుసుకోవడానికి సామాజిక అవగాహనను పెంచుకోవడానికి పుస్తకాలు విస్తృతంగా చదవాలన్నారు. పార్లమెంట్ గ్రంథాలయంలో 17 లక్షల పుస్తకాలనున్నాయని, ఆసక్తి కలిగిన విద్యార్థులను ఢిల్లీ తీసుకెళ్తాన్నారు. కలెక్టర్ ఆర్‌వీ కర్ణన్ మాట్లాడుతూ.. విద్యార్థులు ప్రతిరోజు పడుకునే ముందు మంచి పుస్తకాలను చదవడం అలవాటు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ కేఎస్ఎన్ రత్నప్రసాద్, అధ్యాపకులు సీతారాం, జే రమేష్, స్టాఫ్ క్లబ్ సెక్రటరీ సుబ్రహ్మణ్యం, నాగూర్, సాంబశివరావు, లక్ష్మీకాంతం, సీహెచ్ రమేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

సాక్షి
Fri, 15 November 2019
https://epaper.sakshi.com/c/45745084

విష్ణువందన, బాలలసదనం సూపరింటెండెంట్ వరలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

ఉన్నప్పుడే దేశం సుభిక్షంగా ఉంటుందన్నారు.



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న మంత్రి అజయ్, ఎంపీ నామా, ఎమ్మెల్సీ బాలసాని, తదితరులు



కార్యక్రమానికి హాజరైన అధ్యాపకులు, విద్యార్థులు

# పుస్తక పఠనంతో వ్యక్తిత్వ వికాసం

- **'ఎస్ఆర్అండ్ బీజీఎన్ఆర్'లో బుక్ క్లబ్ ప్రారంభంలో మంత్రి పువ్వాడ**
- **హాజరైన ఎంపీ నామా నాగేశ్వరరావు, కలెక్టర్ కర్ణన్**

**ఖమ్మం అర్బన్, నవంబరు 14 :** పుస్తక పఠనంతో వ్యక్తిత్వ వికాసం పెంపొందుతుందని రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. ఎంపీ నామా నాగేశ్వరరావు, కలెక్టర్ ఆర్వీ కర్ణన్‌తో కలిసి గురువారం ఆయన ఖమ్మం ఎస్ఆర్అండ్‌బీజీఎన్ఆర్ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన కాలేజ్ బుక్ క్లబ్ (సీబీసీ) ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎంతో ఘన చరిత్ర గల ఎస్ఆర్అండ్ బీజీ ఎన్ఆర్ కళాశాలలో తరగతుల బోధన తోపాటు విద్యార్థుల వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందించేలా సాహిత్యాభిలాషను కలిగించే కార్యక్రమాలకు ప్రాధాన్యమిస్తుండటం అభినందనీయమన్నారు. రీడ్ టు లీడ్, లీడ్ టు రీడ్ అనే నినాదంతో 100మంది విద్యార్థులతో బుక్ క్లబ్‌ను ప్రారంభించటం సంతోషంగా ఉందన్నారు.

**బాధ్యతగల పౌరులుగా ఎదగాలి : నామా**

విద్యార్థులు బాధ్యతగల పౌరులుగా ఎదగాలని ఎంపీ నామా నాగేశ్వర రావు ఆకాంక్షించారు. డిగ్రీ కళాశాల అధ్యాపకులు తమ మేధాశక్తిని విద్యార్థుల పురోగతికి వినియోగిస్తుండటం అభినందనీయమన్నారు. విద్యార్థులు ప్రపంచ చరిత్రను తెలుసుకోవటంతోపాటు సామాజిక అవగాహన పెంపొందించుకోవాలని, పార్లమెంట్ గ్రంథాలయంలో 17లక్షల పుస్తకాలున్నాయని ఆయన ఈ సందర్భంగా వివరించారు. ఆసక్తి ఉన్న విద్యార్థులను పార్లమెంట్‌లోని గ్రంథాలయ సందర్శనకు తీసుకెళతానన్నారు.



మాట్లాడుతున్న మంత్రి, ఎంపీ

అనంతరం మంత్రి అజయ్ కుమార్, ఎంపీ నామా, కలెక్టర్ కర్ణన్ ప్రపంచ మేధావుల పోస్టర్‌ను ఆవిష్కరించారు. విద్యార్థులకు బుక్ క్లబ్‌లో సభ్యత్వాలు ఇచ్చారు. కార్యక్రమంలో నగర మేయర్ డాక్టర్ పాపాలాల్, ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీ నారాయణ, కళాశాల ప్రిన్సిపాల్ జీవన్ కుమార్, వైస్ ప్రిన్సిపల్ కేఎస్ఎస్ రత్నప్రసాద్, కాళోజీ అవార్డు గ్రహీత డాక్టర్ సీతారాం, అధ్యాపకుడు జె.రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# పుస్తక పఠనంతోనే జ్ఞానం

○ రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్

**ఖమ్మం టౌన్, వెలుగు:** పుస్తక పఠనమే వ్యక్తిత్వ వికాసానికి పునాదిగా నిలుస్తుందని రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ అన్నారు. గురువారం నగరంలోని ఎస్ఆర్ అండ్ బీజీఎన్ఆర్ డిగ్రీ కాలేజీలో స్టూడెంట్స్ కోసం ఏర్పాటు చేసిన కాలేజ్ బుక్ రీడర్స్ క్లబ్‌ను ఆయన ఖమ్మం ఎంపీ నామా నాగేశ్వరరావుతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాలేజీ అభ్యున్నతికి తన వంతు సహకారాలు అందిస్తానన్నారు. ఖమ్మంకు స్తంభాద్రి విశ్వవిద్యాలయాన్ని ప్రారంభించేందుకు తన వంతు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ కర్ణన్, ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మినారాయణ, మేయర్‌పాపాలాల్, ఆర్జేసీ కృష్ణ, కమర్తపు మురళి, ఇన్‌చార్జ్ ప్రిన్సిపల్ జీవన్‌కుమార్, వైస్ ప్రిన్సిపల్ కె.ఎస్.ఎస్. రత్నప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

**బ్రిడ్జి పనులను వేగవంతం చేయాలి**

ఖమ్మం నగరంలోని ధంసలాపురం రైల్వే ఓవర్ బ్రిడ్జి పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలని మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఆఫీసర్లను ఆదేశించారు. ఖమ్మం ఎంపీ నామా నాగేశ్వరరావు, జిల్లా కలెక్టర్ కర్ణన్‌తో కలిసి గురువారం రైల్వే ఓవర్ బ్రిడ్జి పనుల పురోగతిని పరిశీలించారు.



**రైల్వే ఓవర్ బ్రిడ్జి పనులను పరిశీలిస్తున్న మంత్రి అజయ్‌కుమార్, ఎంపీ నామా నాగేశ్వరరావు**

**కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీ**

ఖమ్మం కార్పొరేషన్, వెలుగు: ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో మంజూరైన కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను గురువారం మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్, ఖమ్మం ఎంపీ నామా నాగేశ్వరరావుతో కలిసి 28 మంది లబ్ధిదారులకు రూ. 28 లక్షల విలువైన చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేదింటి ఆడ పిల్ల వివాహం కుటుంబానికి ఆర్థిక భారం కాకూడదనే సంకల్పంతో ప్రభుత్వం ఆర్థిక సాయం చేస్తుందన్నారు. కార్పొరేషన్ పరిధిలో ఇప్పటి వరకు రూ. 5 కోట్లను లబ్ధిదారులకు అందించినట్లు తెలిపారు.

వెలుగు Fri, 15 November 2019
https://epaper.v6velugu.com/c/45749906

# పుస్తక పఠనమే వ్యక్తిత్వ వికాసానికి పునాది

- రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్
- ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కాఫీ విత్ రీడర్స్ క్లబ్ ప్రారంభం



మంత్రిని సత్కరిస్తున్న అధ్యాపకులు

**నవతెలంగాణ-ఖానాపురంహవేలి**

పుస్తక పఠనం వ్యక్తిత్వ వికాసానికి పునాదిగా నిలుస్తుందని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా ఖమ్మంలోని ఎస్ఆర్ అండ్ బీజీఎన్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల తెలుగు

జిల్లాలో స్వంతంగా యూనివర్సిటీ

ప్రిన్సిపాల్

దేశానికి చరిత్ర తెలుసుకోవాలంటే పుస్తకాలు చదవాలన్నారు. కలెక్టర్ ఆర్వీ కర్ణన్ మాట్లాడుతూ విద్యార్థులు వాట్సాప్, ఇన్‌స్టా గ్రామ్‌లలో కాలక్షేపం చేయకుండా మంచి పుస్తకాలు చదవడం వల్ల జ్ఞానం పెరుగుతుందని సూచించారు. ఈ కార్యక్రమంలో మేయర్ పాపాలాల్, కార్పొరేటర్ కమర్తపు మురళి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గుండాల కృష్ణ, ఇంచార్జి ప్రిన్సిపాల్ శ్రావణ్‌కుమార్, వైస్ ప్రిన్సిపాల్

# గ్రంథాలయాలతోనే విజ్ఞాన సముపార్జన

**• ఖమ్మం నగర మేయర్ జీపాపాలాల్**

**• గ్రంథాలయంలో వారోత్సవాల ప్రారంభం**



**నవతెలంగాణ -ఖమ్మం**

గ్రంథాలయాలు విజ్ఞాన సముపార్జన కేంద్రాలుగా ఎందరో మేధావులను తయారు చేశాయని ఖమ్మం నగర మేయర్ జీ.పాపాలాల్ అన్నారు. గ్రంథాలయ వారోత్స వాలను ఖమ్మం జిల్లా కేంద్ర గ్రంథాలయంలో గురువారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి యువత సెల్ ఫోన్లలో లీనమై.. అనేక ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతు సమన్వయ సమితి జిల్లా కన్వీనర్ నల్లమల వెంకటేశ్వరరావు పుస్తక ప్రదర్శన ప్రారంభించా రు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రంథాలయా లకు పూర్వ వైభవం తీసుకురావడం ద్వారా యువతను సన్మార్గంలో నడిపించవచ్చని అభిప్రాయపడ్డారు.

గ్రంథాలయ సంస్థ చైర్మన్ అజీజ్ ఉల్ హక్ ఖమర్ మాట్లాడుతూ నవతెలంగాణ పబ్లిషింగ్ హౌస్ సౌజన్యంతో పుస్తక ప్రదర్శన ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు. పుస్తక ప్రదర్శనను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. గ్రంథాలయ సంస్థ కార్యవర్గ సభ్యుడు కార్పొరేటర్ పగడాల నాగరాజు, గ్రంథాలయ సంస్థ కార్య దర్శి అర్జున్, సిబ్బంది భాస్కర్, నవతెలంగాణ బుక్‌హౌస్ ఖమ్మం మేనేజర్ కణతాల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

నవతెలంగాణ
Fri, 15 November 2019
epaper.navatelangana.com/c/45748787